ఓటరు స్లిప్ పొందండి ఇలా

- వెబ్‌సైట్‌లో మూడు రకాలుగా లభ్యం
- 'ఓటర్ హెల్ప్‌లైన్' యాప్‌తోనూ పొందే వీలు
- పాత ఓటరు కార్డు ఉన్నవారికి కొత్త నంబర్

హైదరాబాద్, నవంబర్ 25 (నమస్తే తెలంగాణ): ఎన్నికల్లో తమకు ఓటు హక్కు ఉన్నదా? లేదా?, ఓటు హక్కు ఉంటే ఏ పోలింగ్ కేంద్రంలో ఓటు వేయాలనే దానిపై చాలా మందికి సందేహాలున్నాయి. ఈ నేపథ్యంలో ఎన్నికల సంఘం రాష్ట్రంలోని మొత్తం 3.26 కోట్ల మంది ఓటర్లకు స్లిప్పులను పంపిణీ చేసింది. ఈ నెల 25తో ఈ ప్రక్రియ పూర్తయింది. అయినా వివిధ కారణాల వల్ల ఇంకా కొందరికి ఓటరు స్లిప్పులు అందకపోవడంతో వాటిని ఓటర్లే నేరుగా పొందేందుకు ఎన్నికల సంఘం వీలు కల్పించింది. https://electoralsearch.eci.gov.in వెబ్‌సైట్‌లో ఓటర్లు తమ వివరాలు నమోదు చేయడం ద్వారా ఓటరు వివరాలు, సీరియల్ నంబర్, పోలింగ్ కేంద్రం, పోలింగ్ సమయం, పోలింగ్ స్టేషన్ నంబర్ తదితర వివరాలు లభ్యమవుతాయి. ఈ వెబ్‌సైట్‌లో ఓటరు పేరు, ఓటరు గుర్తింపు కార్డు నంబర్ లేదా ఓటరు నమోదులో సమయంలో ఇచ్చిన ఫోన్ నంబర్ సాయంతో 3 రకాలుగా ఓటరు స్లిప్పును పొందవచ్చు. ఓటు వేయడానికి వెళ్లే ముందు ఆ స్లిప్పుతోపాటు ఓటరు కార్డును తీసుకెళ్లాలి. ఒకవేళ ఓటరు కార్డు లేకుంటే ఆధార్ కార్డు, బ్యాంకు పాస్‌బుక్, ఎన్ఆర్ఈజీఎస్ బుక్, డ్రైవింగ్ లైసెన్స్, పాన్‌కార్డు, పాస్‌పోర్టు, ఫొటోతో కూడిన పెన్షన్ డాక్యుమెంట్, ప్రభుత్వ ఉద్యోగ గుర్తింపు కార్డు తదితర 12 రకాల గుర్తింపు కార్డుల్లో దేనినైనా వెంట తీసుకెళ్లి పోలింగ్ అధికారి అడిగినప్పుడు చూపించాల్సి ఉంటుంది.

'ఓటర్ హెల్ప్‌లైన్' యాప్‌తో ఇలా..

ఓటర్లు తమ వివరాలను తెలుసుకోవడంతోపాటు ఓటరు స్లిప్పును డౌన్‌లోడ్ చేసుకునేందుకు కేంద్ర ఎన్నికల సంఘం ప్రత్యేకంగా 'ఓటర్ హెల్ప్‌లైన్' యాప్‌ను రూపొందించింది. గూగుల్ ప్లేస్టోర్ నుంచి ఈ యాప్‌ను ఫోన్‌లో ఇన్‌స్టాల్ చేసుకుంటే అన్ని వివరాలు సులభంగా లభ్యమవుతాయి. ఆ యాప్ సాయంతో ఓటరు కార్డుపై ఉండే క్యూర్ కోడ్‌ను స్కాన్ చేయడం లేదా ఓటరు గుర్తింపు కార్డు నంబర్‌ను నమోదు చేయడం ద్వారా ఆ ఓటరు వివరాలతోపాటు పోలింగ్ కేంద్రం, సమయం తదితర వివరాలన్నీ పొందవచ్చు.

బీఎల్వోలదే కీలక పాత్ర

ఎన్నికల ప్రక్రియలో బూత్ లెవల్ ఆఫీసర్ (బీఎల్వో)లదే కీలక పాత్ర. ఓటర్లు తమ వివరాలను మార్చుకోవడంతోపాటు ఓటు నమోదు, తొలగింపునకు రాష్ట్రవ్యాప్తంగా బీఎల్వోలను నియమించారు. ఓటరు జాబితాను రూపొందించడం, ఇంటింటికీ తిరిగి ఆ జాబితాను పరిశీలించడం, చనిపోయినవారి పేర్లను జాబితా నుంచి తొలగించడం, కొత్త వారికి ఓటుహక్కు కల్పించడంతోపాటు స్థానిక ఓటర్లు, రాజకీయ పార్టీల ప్రతినిధుల సందేహాలను తీర్చడం వీరి విధి. బీఎల్వోల ఫోన్ నంబర్లను https://ceotelangana.nic.in/home.html వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు. ఆ వెబ్‌సైట్‌లోని ఆఫీసర్ రిటైల్స్‌లో బీఎల్వోపై క్లిక్ చేస్తే జిల్లా, నియోజకవర్గం ఆప్షన్ వివరాలు అడుగుతారు. వాటిని ఎంపిక చేయగానే బీఎల్వో నంబర్ కనిపిస్తుంది. ఆ నంబర్‌కు ఫోన్‌చేసి ఎవరైనా తమ సందేహాలను నివృత్తి చేసుకోవచ్చు.

పాత కార్డు స్థానంలో కొత్త కార్డు

రాష్ట్రంలో పాత ఓటరు కార్డులు ఉన్నవారికి ఎన్నికల సంఘం కొత్త ఓటరు కార్డు నంబర్లను కేటాయించింది. పాత కార్డులో మొత్తం 14 డిజిట్స్ (ఆంగ్ల అక్షరాలు APతోపాటు 12 అంకెలు) ఉంటాయి. వీటి స్థానంలో దేశవ్యాప్తంగా ఒకే ఫార్మాట్ ఉండాలన్న ఉద్దేశంతో కొత్త నంబర్లను ఇచిన ఎన్నికల సంఘం.. ఓటర్లు ఆ నంబర్లను తెలుసుకునేందుకు https://ceotelangana.nic.in/ home.html వెబ్‌సైట్‌లో వీలుకల్పించింది. ఈ వెబ్‌సైట్ ఒపెన్ చేయగానే 'సెర్చ్ న్యూ ఎపిక్ నంబర్ వీత్ ఓల్డ్ నాన్–స్టాండర్డ్ ఎపిక్ నంబర్' అనే ఆప్షన్‌పై క్లిక్ చేయాలి. అనంతరం ఓపెన్ అయ్యే పేజీలో పాత కార్డు ఎపిక్ నంబర్ నమోదు చేస్తే కొత్త కార్డు నంబర్ వస్తుంది. రాష్ట్రంలో ఇప్పటికీ లక్షల మంది ఓటర్లకు పాత కార్డులు ఉన్నట్టు గుర్తించిన ఎన్నికల అధికారులు.. కొత్త కార్డు నంబర్‌ను తీసుకోవాలని ఆయా ఓటర్లకు సూచించారు. పాత కార్డు ఉన్నవారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వారు ఓటు వేయడానికి ఎలాంటి అభ్యంతరం ఉండదని స్పష్టం చేశారు. కానీ, వారి వివరాలు కొత్త కార్డు నంబర్‌తో ఉంటాయని తెలిపారు.

పెండింగ్ డీఏల మంజూరుకు అనుమతించండి

- ఎన్నికల సంఘానికి మాజీ ఎమ్మెల్సీ బీ మోహన్‌రెడ్డి విజ్ఞప్తి

హైదరాబాద్, నవంబర్ 25 (నమస్తే తెలంగాణ): ఉపాధ్యాయ, ఉద్యోగులకు, పెన్షనర్లకు ఇవ్వాల్సిన మూడు పెండింగ్ డీఏల మంజూరుకు అనుమతించాలని మాజీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ పార్టీ నేత బీ మోహన్‌రెడ్డి ఎన్నికల సంఘాన్ని కోరారు. తమ ప్రతిపాదనలను పరిగణనలోకి తీసుకొని, తమకు న్యాయం చేసేలా నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పెరిగిన ధరలతో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, రిటైర్డ్ ఉద్యోగులు జీవనం కష్టతరంగా మారిందని, కావున డీఏల మంజూరుకు గ్రీన్‌సిగ్నల్ ఇవ్వాలని మోహన్‌రెడ్డి కోరారు.

విశాఖ ఫిషింగ్ హార్బర్‌లో అగ్నిప్రమాదంపై వీడిన మిస్టరీ

- ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు

హైదరాబాద్, నవంబర్ 25 (నమస్తే తెలంగాణ) : విశాఖ ఫిషింగ్ హార్బర్ బోట్ల అగ్ని ప్రమాదం కేసు మిస్టరీ వీడింది. ఈ కేసులో వాసుపల్లి నాని, అతడి మామ సత్యంను అరెస్ట్ చేసినట్టు విశాఖ సీపీ రవిశంకర్ అయ్యనార్ తెలిపారు. వాసుపల్లి నానితో పాటు అతడి మామ సత్యం ప్రమాదానికి అసలు కారణమని తేల్చారు. వాసుపల్లి నాని అక్కడ కుక్ కాగా.. సత్యం వాచ్‌మన్‌గా పనిచేస్తుంటారని పేర్కొన్నారు. ఈ నెల 19న సాయంత్రం 6 గంటలకు వీరిద్దరూ అల్లిపల్లి వెంకటేశ్‌కు చెందిన 887 నంబర్ బోటులో మద్యం తాగి చేప ఫ్రై చేసుకుని పార్టీ చేసుకొన్నారని తెలిపారు. అనంతరం సిగిరెట్ తాగి పక్కన ఉన్న 815 బోటుపై పడేసినట్టు సీపీ తెలిపారు. దీంతో వలకు ఉన్న నైలాన్ తాడుకు అంటుకొన్న మంటలు మిగిలిన అన్ని బోట్లకు వ్యాపించి కాలిపోయాయని వివరించారు. ఇది గమనించిన వీరు అక్కడి నుంచి జారుకున్నారని తెలిపారు. వీరిద్దరిపై ఐపీసీ సెక్షన్ 437,438,285 ప్రకారం కేసు నమోదు చేశామని సీపీ తెలిపారు.

శ్రీవారి మెట్లు ఎక్కుతూ.. గుండెపోటుతో డీఎస్పీ మృతి

హైదరాబాద్, నవంబర్ 25 (నమస్తే తెలంగాణ) : తిరుమల శ్రీవారి మెట్ల మార్గంలో గుండెపోటుతో డీఎస్పీ మృతి చెందారు. శనివారం ఉదయం 1,805 మెట్టు దగ్గర ఇంటెలిజెన్స్ డీఎస్పీ కృపాకర్ (59) కుప్పకూలారు. దీంతో డీఎస్పీని దవాఖానకు తరలించేలోపే మృతి చెందారు. ప్రధాని మోదీ పర్యటనకు సంబంధించి భద్రతా విధుల నిమిత్తం.. కృపాకర్ తిరుమలకు వచ్చినట్టు అధికారులు తెలిపారు. కృపాకర్ స్వస్థలం విజయవాడ సమీపంలోని పోరంకి కాగా.. ఘటనపై ఆయన కుటుంబసభ్యులకు అధికారులు సమాచారం ఇచ్చారు.

ఏపీ-ఒడిశా సరిహద్దులో టిప్పర్ బోల్తా

- ఐదుగురు కార్మికుల మృతి

హైదరాబాద్, నవంబర్ 25 (నమస్తే తెలంగాణ) : ఏపీ–ఒడిశా సరిహద్దులోని కటాఫ్ ఏరియా హంతల్‌గూడ ఘాట్ రోడ్డులో టిప్పర్ బోల్తాపడింది. ఈ ప్రమాదంలో ఐదుగురు కార్మికులు అక్కడకక్కడే మృతిచెందగా, మరో పది మందికి తీవ్రగాయాలయ్యాయి. అల్లూరి జిల్లా సరిహద్దులోని చిత్రకొండ నుంచి జడంబోకు టిప్పర్ సిమెంట్‌లోడు, ఇనుప రాడ్లతో బయల్దేరింది. ఈ క్రమంలో టిప్పర్ హంతల్‌గూడ ఘాట్ రోడ్డులో బోల్తాకొట్టింది. ప్రమాద సమయంలో టిప్పర్‌పై 16 మంది కూలీలు కూడా ఉన్నారు. ఐదుగురు మృతిచెందారు. క్షతగాత్రులను పోలీసులు, బీఎస్ఎఫ్ జవాన్లు జోడాంబో ఆసుపత్రికి తరలించారు. బాధితులు నవరంగ్‌పూర్ జిల్లాకు చెందిన వారు అని పోలీసులు గుర్తించారు.

డిసెంబర్‌లో తిరుమల కోదండరామస్వామికి కల్యాణం

హైదరాబాద్, నవంబర్ 25 (నమస్తే తెలంగాణ) : తిరుపతి కోదండరామాలయంలో డిసెంబర్‌లో పలు విశేష ఉత్సవాలు నిర్వహించనున్నారు. డిసెంబర్ 1, 28 తేదీల్లో పునర్వసు నక్షత్రం సందర్భంగా ఉదయం 11 గంటలకు సీతారాముల కల్యాణం జరుగనున్నదని ఆలయ అధికారులు తెలిపారు. డిసెంబర్ 2, 9, 16,23, 30 తేదీల్లో శనివారం పురస్కరించుకొని ఉదయం 6 గంటలకు శ్రీ సీతారామలక్ష్మణుల మూలవర్లకు అభిషేకం నిర్వహిస్తామన్నారు. డిసెంబర్ 12న అమావాస్య సందర్భంగా ఉదయం 7 గంటలకు సహస్ర కలాశాభిషేకం, రాత్రి 7 గంటలకు హనుమంత వాహన సేవ జరుగనున్నదని పేర్కొన్నారు. డిసెంబర్ 26న పౌర్ణమి సందర్భంగా అష్టోత్తర శతకలశాభిషేకం నిర్వహిస్తామని వివరించారు.

నేడు, రేపు ఓటరు కార్డుల పంపిణీ

హైదరాబాద్, నవంబర్ 25 (నమస్తే తెలంగాణ): ఎన్నికల కమిషన్ అందించిన ఓటరు గుర్తింపు కార్డులను నేడు, రేపు పంపిణీ చేస్తున్నట్టు పోస్టల్‌శాఖ ఏడీ ఎన్ఎస్ఎస్ రామకృష్ణ ఒక ప్రకటనలో శనివారం తెలిపారు. 26, 27 సెలవు రోజులైనా 27 పోస్టుఆఫీసులు 186 సిబ్బందితో 66,127 ఓటరు కార్డులను పంపిణీ చేస్తామని వెల్లడించారు. ఎన్నికల సంఘం ద్వారా 59.78 లక్షల ఓటరు కార్డులను బుక్ చేసుకోగా, 2023 జనవరి నుంచి ఇప్పటి వరకు 51.41 లక్షల కార్డులను ఓటర్లకు చేరవేసినట్టు చెప్పారు. అడ్రసులు సరిగా లేకపోవడం, కార్డుదారుల ఫోన్ నంబర్లు సరిగా లేకపోవడం.. ఫోన్ లిఫ్ట్ చేయకపోవడం తదితర కారణాలతో 58,903 కార్డులు వెనక్కి పంపినట్టు వివరించారు. ఎలక్ట్రానిక్ పోస్టల్ బ్యాలెట్లను డిసెంబర్ 3వ తేదీ ఉదయం కౌంటింగ్ ప్రారంభమయ్యే నాటికి చేరవేస్తామని తెలిపారు.

నేడు మూడు విడతల్లో క్యాట్

హైదరాబాద్, నవంబర్ 25 (నమస్తే తెలంగాణ) : దేశవ్యాప్తంగా కామన్ అడ్మిషన్ టెస్ట్ (క్యాట్) రాత పరీక్ష ఆదివారం నిర్వహించనున్నారు. పరీక్షను మూడు సెషన్లలో నిర్వహించనున్నట్టు ఐఐఎం లక్నో తెలిపింది. ఉదయం 8:30 గంటల నుంచి 10:30 గంటల వరకు మొదటి విడత, మధ్యాహ్నం 12:30 గంటల నుంచి 2:30 గంటల వరకు రెండో విడత, సాయంత్రం 4:30 గంటల నుంచి 6:30 గంటల వరకు మూడో విడత పరీక్ష ఉంటుందని వివరించింది. క్యాట్ పరీక్షకు 3.30 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకొన్నారు. జాతీయంగా 155 పట్టణాల్లో 400కు పైగా పరీక్షాకేంద్రాలను ఏర్పాటు చేశారు.

బీజేపీ మిత్రపక్షాలు సీబీఐ, ఈడీ

- కోడ్ ఉల్లంఘనకు పాల్పడుతున్న మోదీ
- సీపీఎం ప్రధాన కార్యదర్శి ఏచూరి విమర్శ

హైదరాబాద్, నవంబర్ 25 (నమస్తే తెలంగాణ): దేశవ్యాప్తంగా బీజేపీకి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ), సీబీఐ అతిపెద్ద మిత్రపక్షాలుగా వ్యవహరిస్తున్నాయని సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ఆరోపించారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో బీజేపీకి ఓటమి తప్పదని జోస్యం చెప్పారు. అందుకే ప్రతిపక్ష నేతలపై ఈడీ, సీబీఐలను ఉసిగొల్పుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ప్రచారం కోసం హైదరాబాద్ వచ్చిన ఏచూరి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నిర్వహించిన మీట్ ది ప్రెస్‌లో మాట్లాడారు. రాజ్యాంగ సంస్థలైన సుప్రీంకోర్టు, ఇన్‌కమ్‌ట్యాక్స్ డిపార్ట్‌మెంట్ (ఐటీ), ఎలక్షన్ కమిషన్, ఎన్‌ఫోర్స్‌మెంట్(ఈడీ) సీబీఐలు.. బీజేపీ చేతిలో బందీ అయ్యాయని అన్నారు. ఎన్నికల వేళ ప్రతిపక్ష పార్టీల తరపున పోటీలో ఉన్న అభ్యర్థులపై జరుగుతున్న ఐటీ దాడులను తప్పుపట్టారు. ప్రధాని మోదీ ఎన్నికల ప్రచారంలో కోడ్ ఉల్లంఘిస్తున్నా ఎలక్షన్ కమిషన్ ఆయనకు నోటీసుఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు.


BLOCKBUSTER నేడే చూడండి
WITNESS THE STREET SMARTNESS OF OUR HEADCONSTABLE RAMAKRISHNA
సంధ్య 70 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
విజేత ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00
విమల్ ఎ/సి - బాలానగర్ 11.00,2.00,6.00,9.00
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.00,2.15,6.00,9.15
భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.00,2.00,6.00,9.00
తాళ్ళూరి కాంప్లెక్స్- ఇసిఐఎల్ 11.00,2.00,6.00,9.00
శివరంజని ఎ/సి - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00
లక్ష్మి 70 ఎ/సి - శంషాబాద్ 11.00,2.00,6.00,9.00
వెంకటరమణ పద్మావతి - కాచిగూడ 2.45,9.30
స్వప్న 35 - కాటేదాన్ 11.00,2.00,6.00,9.00
ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 10.45,4.00,11.15
PVR ఆర్.కె - బంజారాహిల్స్ 10.25,8.10,11.10
PVR పెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 11.00,7.30,11.05
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 11.20,7.50,10.50
PVR ఫోరంమాల్ - కూకట్‌పల్లి 11.05,2.05,7.40,11.10
PVR గలేరియా - పంజాగుట్ట 11.20,1.40,7.50,10.50
PVR పీవిఆర్ - ఎర్రమంజిల్ 11.00,5.00,10.50
PVR పీవిఆర్ - మూసారంబాగ్ 11.15,7.50,10.50
PVR ప్రెస్టిజ్ ప్రైమ్ - గచ్చిబౌలి 10.40,7.50,10.50
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 11.40,4.45,10.30
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి 11.15,7.30,10.30
PVR ఎస్2 ఎ/సి - మల్లాపూర్ 11.00,7.50,10.50
మంజీర మాల్ - కూకట్‌పల్లి 2.00,4.35,11.00
CCPL - మల్కాజ్‌గిరి 11.35,4.10,8.05,10.30
డి.ఎస్.ఎల్ - ఉప్పల్ 1.25,4.25,7.20,10.50
మంత్రామాల్ - అత్తాపూర్ 10.30,4.40,10.50
సుధ ఎ/సి - శాలిబండ 4.45,10.45
ఐనాక్స్ - బంజారాహిల్స్ 1.30,7.40,10.40
జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 10.40,1.40,4.40,7.40,10.40
ఎం.పి.మాల్ - కాచిగూడ 4.45,10.50
సత్వనెక్లిస్ మాల్ - కవాడిగూడ 10.20,7.50,10.50
అశోక - వై.జంక్షన్ 11.00,2.00,7.50,10.50
మీరజ్ - బిల్‌సుఖ్‌నగర్ 11.00,8.00,10.50
మీరజ్ - ఐడిపిఎల్ 11.00,8.00,10.50
మీరజ్ - చందానగర్ 11.00,8.00,10.50
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.00,